# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 24-08-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **స్వాతంత్ర్య పోరాటం రగిల్చిన గొప్ప నాయకుల ప్రసంగాలను యువ ప్రజా ప్రతినిధులు తెలుసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.**
2. **కూటమి ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.**
3. **ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు.**
4. **రాష్ట్ర ప్రభుత్వం మద్యం నియంత్రణే లక్ష్యంగా కొత్త బార్ పాలసీని అమల్లోకి తెచ్చిందని ఎక్సైజ్ సంచాలకులు రాహుల్ దేవ్ శర్మ అన్నారు.**

===========================

ఢిల్లీలో రెండు రోజుల పాటు జరగనున్న అఖిల భారత సభాపతుల సదస్సును కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొప్ప నాయకుల ప్రసంగాలను సభాపతులు యువ ప్రజాప్రతినిధులకు ఉపయోగపడే విధంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. స్వాతంత్ర సమరయోదులైన నేతలు శాసన విధానాల రూపకల్పనకు దోహదపడ్డారని గుర్తించాలన్నారు. స్వాతంత్ర్య పోరాటం రగిల్చిన గొప్ప నాయకుల వ్యాఖ్యలను యువ ప్రజా ప్రతినిధులు తెలుసుకోవాలని పేర్కొంటూ...

వాయిస్.. 26 సెకన్లు

---------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం నగరపాలక సంస్థలో చెత్త తొలగించే పనులను ఈరోజు పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 85 లక్షల చెత్త నిల్వ ఉందని తెలిపారు. ఇప్పటి వరకూ 72 లక్షల టన్నుల చెత్తను తొలగించగా మరో 13 లక్షల టన్నుల చెత్త తొలగించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మచిలీపట్నం లో మొత్తం 42 వేల టన్నుల చెత్తకు గాను 19 వేల టన్నులు పూర్తిగా తొలగించామని పేర్కొంటూ..

వాయిస్...26 సెకన్లు

---------------------------

తిరుపతిలోని తారకరామ స్టేడియంలో అమరావతి ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తిరుపతి వేదికగా అమరావతి ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొంటూ...

(వాయిస్... 30 సెకన్లు)

---------------------------

తూర్పుగోదావరి జిల్లాలో 5 లక్షల 59 వేల 302 స్మార్ట్ రేషన్ కార్డులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయాలకు పంపిణీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలిపారు. పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు రేపటి నుంచి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందజేయడం జరుగుతుందని, కాబట్టి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. జిల్లాలోని కార్డు దారులందరూ స్మార్ట్ రేషన్ కార్డులను పొందవలసిందిగా జాయింట్ కలెక్టర్ సూచించారు.

---------------------------

బెట్టింగ్ యాప్ వల్ల జరుగుతున్న పరిణామాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్ లైన్ గేమింగ్ బిల్లు-2025 తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రకాశం జిల్లా యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎంతో మంచి పరిణామమని వారు ఆకాశవాణికి తెలిపారు. యువతను, ప్రజలను మోసం చేసే ఆన్ లైన్ గేమ్స్‌కు కళ్లెం వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు.

..వాయిస్... 25 సెకన్లు

---------------------------

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని అనంతపురం అదనపు ఎస్పీ ఇంతియాజ్ బాషా తెలిపారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ఫిట్ ఇండియాలో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జుంబా డ్యాన్స్, రోప్ స్కిప్పింగ్, యోగ, సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

---------------------------

అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్ర యువ సంకల్ప్ 2కె-25' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని యుజవన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. యువతలోని సృజనాత్మకత, ఆవిష్కరణ, ప్రతిభ ప్రపంచ స్థాయిలో ప్రతిధ్వనించేందుకు ఈ డిజిటల్

మారథాన్‌ను నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్ర యువ సంకల్ప్ పోస్టర్లలో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చని, లేదా వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. వీడియో లింక్ రూపంలో యువత తమ ప్రతిభను అప్‌లోడ్ చేయాలని చూచించారు. రేపటి నుంచి నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకూ ఈ క్యాంపెయిన్ కొనసాగుతుంది.

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం మద్యం నియంత్రణ, వ్యాపార నిర్వహణలో సమగ్ర మార్పులే లక్ష్యంగా కొత్త బార్ పాలసీని అమల్లోకి తెచ్చిందని ఎక్సైజ్ సంచాలకులు రాహుల్ దేవ్ శర్మ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో, కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం జిల్లాల ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్లు, ఇతర అధికారులతో నిన్నసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త పాలసీ ప్రకారం బార్ లైసెన్సుల మంజూరులో ఆన్‌లైన్ విధానం అమలు చేస్తూ, ఎంపికలో పారదర్శకత పాటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 840 బార్లలో పది శాతం చొప్పున 84 బార్లు కల్లు గీత కార్మికులకు కేటాయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కొత్త వారిని ప్రోత్సహించేందుకు లైసెన్స్ ఫీజులను 70 నుంచి 50 శాతానికి తగ్గించామని, ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించే సౌలభ్యం కల్పించామన్నారు.

---------------------------

పశ్చిమ బెంగాల్, పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని, రేపు మరొక అల్పపీడనం ఏర్పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఈరోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ఎమ్.వెంకట్రావు తెలియజేస్తూ...

వాయిస్..25 సెకన్లు

=====================